ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సీజేఐ చంద్రచూడ్ నివాసంలో
## వినాయక పూజ



ప్రధాని మోడీ హాజరు
కావడంపై విమర్శలు
2లో..

సంపుటి: 2 | సంచిక: 155 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

కౌశిక్ రెడ్డి.. గాంధీల మధ్య
# సవాళ్లు ప్రతిసవాళ్లు






హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వ్యవహారం రాజకీయంగా రచ్చకు దారితీసింది. నగరంలోని మాదాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి అరికపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లారు. దీంతో అక్కడ రచ్చరచ్చ జరిగింది. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతివ్వాలంటూ గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులను తోసుకొని లోపలకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్టుగా తెలుస్తోంది. ఆయన ఇంటి అద్దాలు కూడా పగిలినట్టుగా సమాచారం. ఊహించని పరిణామంతో అక్కడ బీతావాహ పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నియంత్రించడం పోలీసులకు కూడా కాస్త కష్టంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అరికపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి తన ఇంటికి వస్తానని రాలేదు కాబట్టే తాను ఆయన ఇంటికి వెళ్లానని గాంధీ అన్నారు. నా ఇంటికి నువ్వు రాలేకపోయావ్.. నేనే మీ ఇంటికి వచ్చా. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్. కౌశిక్ రెడ్డి వచ్చాక బీఆర్ఎస్ నాశనమైంది. అతడి వల్లే పార్టీ ఓడిపోయిందని అన్నారు. తన ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. గాంధీ తన రౌడీలను తీసుకొని నా ఇంటి మీదకు వచ్చాడు. నాపై హత్యాయత్నం చేశారు. పోలీసులే దగ్గరుండి దాడి చేయించారు. ఈ చర్యకు కచ్చితంగా ప్రతిచర్య ఉంటుంది. రేపు ఏం జరుగుతుందో ..మిగతా 2లో

## సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

### హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకున్నది. సీపీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని రెండు వేర్వేరు వాహనాల్లో తరలిస్తున్నారు. రెండు వేర్వేరు వాహనాల్లో బీఆర్ఎస్ నేతలను పోలీసులు ..మిగతా 2లో





సీపీఎం దిగ్గజ నేత
# సీతారాం ఏచూరి కన్నుమూత

### ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో కన్నుమూత
### సంతాపం ప్రకటించిన సీపీఎం పొలిట్ బ్యూరో
### పలువురు ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): మాటల్లో మెతకదనం..భావంలో తీవ్రత..మృదు స్వభావం ఆయన సొంతం. మెతకగా ఉన్నట్లు కనిపిం చినా...దేశం కోసం పాటుపడే ఆయన అతురత చురకత్తిలా ఉ ఒండేది. సమస్య ఎక్కడ ఉన్నా పరుగె త్తే ప్రవాహం ఆయన నైజం. చిన్న వయసులోనే రాజకీయాల్లో ఆరితేరారు. వామపక్ష భావజాలం అనుణువణువూ నింపుకున్న ఏచూరి.. నిరంతరం భారత ఆర్థిక అభివృద్ధి కోసం తపిం చేవారు. ఆయనే సీతారం ఏచూరి. ఇంతటి మహోన్నతుడు భారత రాజకీయాల్లో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. అత్యతం పిన్నవయసు లోనే దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తెలుగు బిడ్డ. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో దిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన ..మిగతా 2లో



జర్నలిస్టుల సంక్షేమానికి
## కట్టుబడి ఉన్నాం
### ఢిల్లీ జర్నలిస్టులతో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## 17న ప్రజాపాలన దినోత్సవం
### పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సీఎం
### ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ శాంతికుమారి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ విమోచన దినం.. సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల ..మిగతా 2లో



### రాజకీయ సంక్షోభం వేళ..
## బంగ్లాకు రష్యా హెచ్చరిక



ఢాకా, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం):రాజకీయ సంక్షోభంతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌కు రష్యా హెచ్చరికలు జారీ చేసింది. రాజకీయ గొడవలు పక్కనపెట్టి ముందు మా అప్పు సంగతి తేల్చండి అని నిలదీసింది. రూప్పూర్ క్షిపణి ప్లాంట్ కోసం మార్చి 2022 నుంచి మార్చి 2024 మధ్యలో బంగ్లాదేశ్ ..మిగతా 2లో



తెలంగాణ విమోచనపై
## రేవంత్ వెనకడుగు
### ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారు
### కేసీఆర్‌కు నీకు తేడా లేదని రుజువయ్యింది
### సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహంచడంలో రేవంత్ రెడ్డి భయపడు తున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సం జయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజా నికి జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం ..మిగతా 2లో

## కౌశిక్ రెడ్డి.. గాంధీల మధ్య

# సవాళ్లు ప్రతిసవాళ్లు

మొదటి పేజీ తరువాయి...

మీరు చూస్తారు. రేపు కచ్చితంగా అరికపూడి గాంధీ ఇంటికి వెళ్లి తీరుతా' అని అన్నారు.దాడి ఘటనకు ముందు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూఅరికపూడి గాంధీపై మండిపడ్డారు. 'బ్రోకర్‌వి నువ్వా నేనా.. టీడీపీలో గెలిచి బాబును మోసం చేశావు.. బీఆర్ఎస్‌లో గెలిచి కేసీఆర్‌ను మోసం చేశావు' అని నిందించారు. 'మిస్టర్ గాంధీ గుర్తు పెట్టుకో.. సీఎం అవుతానని చెప్పుకున్న ఈటెలను బొంద పెట్టిన మగాణ్ణి నేను.. తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డను అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఎక్కడ నుంచో వచ్చి నాకు సవాల్ చేస్తే ఊరుకుంటానా?' అంటూ కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేపు ఉదయం 11గంటలకు మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో గాంధీ ఇంటికి వెళతామని కౌశిక్ రెడ్డి తెలిపారు. జిల్లా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అంతా రావాలని పిలుపునిస్తున్నానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అనుమతితో చెబుతున్నానన్నారు. 'నీకు నాకు ఏమైనా తగాదాలు ఉన్నాయా? నీకు నాకు ఏం పంచాయితీ? బీఆర్ఎస్ బి ఫామ్ మీద గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడానికి సిగ్గు అనిపించడం లేదా?' అని ప్రశ్నించారు. మగాడివి ఐతే రాజీనామా చేసి మళ్లీ గెలువాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. అక్కడే మీ బలం, మా బలం ఏంటో తేల్చుకుందామన్నారు. అప్పుడు మొనగాడివి అని ఒప్పుకుంటానని కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలంటూ పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ ఇంటికి బయలుదేరుతా అనగానే తన ఇంటి చుట్టూ కంచెలు వేశారని కౌశిక్ రెడ్డి విమర్శించారు. తనను ముందస్తుగా అరెస్ట్ చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తాను కూడా గాంధీకి సహచర ఎమ్మెల్యేనేనని అన్నారు. ఇద్దరం ఒకే పార్టీలో ఉంటే ఇద్దరం కలిసి బీఆర్ఎస్ భవన్‌కు వెళతామన్నానని.. దానికి గాంధీ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ మారనప్పుడు బీఆర్ఎస్ పార్టీ జెండా పెట్టుకోవడానికి ఎందుకు అభ్యంతరం అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది మీరే కదా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు మీకెందుకు అంత భయం అవుతుందని నిలదీశారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీపై కూడా కౌశిక్



రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని సవాల్ చేశారు. లేకుంటే తానే గాంధీ ఇంటికి వెళ్లి గులాబీ జెండా ఆయన ఇంటిపై ఎగరేసి వస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెడతానంటూ సవాల్ చేశారు. సవాల్ నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు.పోలీసులు ఆయన్ని బయటకు రాకుండా కట్టడి చేస్తున్నారు. మరోవైపు కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మహిళా నేతలు ఫైర్ అయ్యారు. ఆయన చేసిన చీరా గాజుల విమర్శలపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు బీఆర్ఎస్ పుట్టుకే ఫిరాయింపులతో మొదలైందని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి మాటలు పదే పదే మాట్లాడితే మాత్రం కౌశిక్ రెడ్డికి కచ్చితంగా చెప్పుతో బుద్ధి చెబుతామన్నారు. ఆయన మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీ నివాసం వద్ద కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అరికెపూడి గాంధీ సైతం కౌశిక్ రెడ్డికి రివర్స్ సవాల్ విసిరారు. '11 గంటలకు వస్తా అన్నావు.. రాకుంటే నేను నీ ఇంటికి 12 గంటలకు వస్తా.. నీ దమ్ము ఏంటో మా దమ్ము ఏంటో తేల్చుకుందాం' అని అరేకపూడి గాంధీ ఛాలెంజ్ చేశారు. దీంతో ఇరువురి ఇంటి వద్దా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే తన ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు ఏమీ అవసరం లేదని అరికెపూడి గాంధీ అంటున్నారు.

### నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన ఎమ్మెల్యే గాంధీ

నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుండి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బయటకొచ్చారు. పోలీసులు ఆయనను అరెస్టు చేసి 5 గంటలు స్టేషన్ లోనే ఉంచారు. అతనికి 35 (3) BNS యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులు తీసుకుని ఎమ్మెల్యే గాంధీ బయటకు వచ్చారు. ఆంధ్రా, తెలంగాణ అని కౌశిక్ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్నాడు.. కౌశిక్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. తాము కూడా కౌశిక్ పై కంప్లైంట్ ఇచ్చామని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిని వెంటనే పార్టీ సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ డిమాండ్ చేశారు. తన వ్యక్తి గత వాఖ్యలు చేశాడా.. పార్టీ వాఖ్యలా చెప్పాలని అన్నారు. పార్టీ వాఖ్యలు అయితే, పార్టీ నాయకులు కేసీఆర్ చర్యలు సమాధానం చెప్పాలని కోరారు. రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాన్ని రెచ్చ గొట్టే విధంగా కౌశిక్ రెడ్డి మాట్లాడారు.. తనను ఐదు గంటల పాటు అరెస్ట్ చేసి నిర్బంధించారు. తమ శ్రేణుల మీద దాడులు చేసారని తెలిపారు. మరోవైపు.. పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్లో రాజకీయ సందిగ్ధత కనిపిస్తుందన్నారు. ఓ వైపు కేటీఆర్, హరీష్ లు కొట్లాడుతున్నారు.. పాడి కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్లు అరికెపుడి గాంధీ బీఆర్ఎస్ లోనే ఉన్నాడు, అప్పుడు ఎందుకు అనలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించాలి.. లేదంటే కేసీఆర్ కౌశిక్ రెడ్డితో మాట్లాడించాడు అనుకుంటారని అద్దంకి దయాకర్ తెలిపారు. సెంటిమెంట్‌ను వాడుకొని పబ్బం గడుపుకున్న వాళ్ళను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అన్నారు. BNS 11 సెక్షన్ల కింద అరికెపూడి గాంధీపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి కేసును సుమోటోగా సైబరాబాద్ పోలీసులు సేకరించారు. ఏ1 అరికెపూడి గాంధీతో పాటు 15 మంది గాంధీ అనుచరులు తదితరులపై కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి ఎస్సై మహేష్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. సెక్షన్లు 189, 191(2), 191(3), 61, 132, 329, 333, 324(4), 324(5), 351(2) కింద కేసు నమోదు చేశారు.



## సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి...

తరలిస్తున్నారు. ఎమ్మెల్యేలు, నేతలు ఉన్న ఓ వాహనాన్ని కేశంపేట వైపు తరలిస్తున్నారు. మరో వాహనాన్ని షాద్‌నగర్ వైపుగా తరలిస్తున్నారు. నేతలను ఎక్కడికి తరలిస్తున్నారనే విషయం మాత్రం తెలియరాలేదు. అయితే, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని విడుదల చేయడంపై బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం తెలిపారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేశారు. అరెస్టు చేయకపోతే కోర్టు వెళ్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసంపై ఎమ్మెల్యే గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యక్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. కౌశిక్‌రెడ్డి ఇంటిపై కోడి గుడ్లు, టమాటాలు విసిరేశారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కుర్చీలతో దాడికి దిగారు. ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వచ్చిన గాంధీని పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. అయితే, దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ సీపీ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగింది. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దాడిని ప్రోత్సహించిన సీఐ, ఏసీపీలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు బలవంతంగా అరెస్టులకు దిగారు. బీఆర్ఎస్ నేతలను ఈడ్చుకుంటూ వాహనాల్లో పడేశారు. ఈ క్రమంలో హరీశ్‌రావును పోలీసులు లాక్కువెళ్లేందుకు ప్రయత్నించగా హరీశ్‌రావు కిందపడిపోయారు. ఈ క్రమంలో ఆయన చేతికి గాయమైనట్లు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## 17న ప్రజాపాలన దినోత్సవం

మొదటి పేజీ తరువాయి...

కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. 17న గణెలిష్ నిమజ్జనం ఉన్నందున ఈ సమావేశానికి హాజరయ్యే వారికి ట్రాఫిక్ నియంత్రణ, తగు మార్గాలను ముందస్తుగా తెలియచేయాలని నగర పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు, పర్యాటక భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, ÷ర్ సర్వీసులు డీజీ నాగి రెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ చంద్రచూడ్ నివాసంలో వినాయక పూజ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (ప్రభాత ఉదయం): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నివాసంలో జరిగిన వినాయక పూజలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. సిజెఐ ఇంటికి వెళ్లిన ప్రధాని మోడీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టేనని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తెలిపారు. ప్రశాంత్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ప్రైవేట్ మీట్ కోసం సిజెఐ చంద్రచూడ్ తన నివాసానికి మోడీని అనుమతించడం మంచిది కాదు అని, ఇలాంటి సమయంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని భూషణ్ పేర్కొన్నారు. సిజెఐ ఇంట్లో జరిగిన గణపతి పూజలో ప్రధాని మోడీ పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిజెఐ ఇంటికి ప్రధాని వెళ్లడం ఎంత వరకు సరైందని నెటిజన్లు నిలదీస్తుండగా మరికొందరు సమర్థిస్తున్నారు. సిజెఐ ఇంట్లో ప్రధాని పూజలో పాల్గొనడం తప్పుడు సంకేతాలు ఎలా అవుతాయని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

## రాజకీయ సంక్షోభం వేళ.. బంగ్లాకు రష్యా హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి...

రష్యా నుంచి 12.65 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. రష్యా ఈ అప్పుకు 4 శాతం వడ్డీ విధించింది. ఆలస్య రుసుము 2.4 శాతం విధించింది. మార్చి 2022 నుంచి 2024 వరకు బంగ్లాదేశ్ రష్యాకు కట్టాల్సిన బాకీలు 480 మిలియన్ డాలర్లు. ఈ ఏడాది మార్చి నుంచి సెప్టెంబర్ వరకు ఆ వడ్డీ రేటు 150 మిలియన్ డాలర్లు ఇంకా మిగిలుంది. సెప్టెంబర్ 15 నాటికి బంగ్లాదేశ్ రష్యాకు కట్టాల్సిన వడ్డీ 630 మిలియన్ డాలర్లు. రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో ఎక్కడ తమ నుంచి తీసుకున్న అప్పు ఎగ్గొడుతుందో అని రష్యా ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. సెప్టెంబర్ 15 లోగా మొత్తం వడ్డీని డాలర్ల రూపంలో కానీ చైనీస్ యువాన్ కరెన్సీ రూపంలో కానీ కట్టాలని ఆదేశాలు జారీ చేసింది. రష్యా నుంచి అప్పు చేసిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఇండియాలో కూర్చుంది. దాంతో ఈ భారం తాత్కాలిక బాధ్యతలు తీసుకున్న మహ్మద్ యూనస్ మెడకు చుట్టుకుంది. అసలు రష్యా ద్వారా షేక్ హసీనా చేసుకున్న ఒప్పందాలు కూడా యూనస్‌కు తెలీవు. ఆమెతో చర్చలు జరుపుదాం అంటే ఎప్పుడెప్పుడు యూకే నుంచి అనుమతి వస్తుందా ఎప్పుడెప్పుడు భారత్ నుంచి చెక్కేద్దామా అని హసీనా వేచి చూస్తోంది. దాంతో యూనస్ రష్యాను ఓ రిక్వెస్ట్ చేసారు. బంగ్లాదేశ్ రష్యాను అప్పుగా తీసుకున్న అసలు మొత్తం చెల్లింపులను 2027 మార్చి నుండి 2029 మార్చి వరకు రెండు సంవత్సరాలు వాయిదా వేయాలని అభ్యర్థించారు. ఇందుకు రష్యా చచ్చినా ఒప్పుకోలేదు. దాంతో బంగ్లాదేశ్ 2027 మార్చిలోనే నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం అసలు మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

మొదటి పేజీ తరువాయి...




సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజాపాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలు న్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునేవాళ్ళమని తెలిపారు. సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.



బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి తో న్యాయవాదులు..

## కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో బిజెపిలో చేరిన జిల్లా న్యాయవాదులు



కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌తో న్యాయవాదులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా ఎల్.బీ.నగర్ కోర్టు న్యాయవాదులు మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ సమక్షంలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరి సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మెంబెర్ షిప్ ప్రోగ్రామ్ ఛైర్మెన్ , మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి , రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యాక్షులు నరసింహ రెడ్డి, బిజెపి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ జి.రామారావు , సీనియర్ అడ్వకేట్ పీఠం ప్రదీప్ కుమార్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొంగళ్ళ నవీన్ , సుదర్శన్ ముదిరాజ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ లీగల్ సెల్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు.




సీతారాం ఏచూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కమ్యూనిస్టు నాయకులు

## ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

సరూర్ నగర్, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) కమ్యూనిస్టు విప్లవ నేత మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ తెలుగు తేజం ఆచరణశీలి ఉద్యమ కెరటం ఆదర్శ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీలకు సోషలిస్టులకు దేశ ప్రజలకు తీరని లోటని సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివ నాయక్, భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్, సిపిఐ నేతలు గాజర్ల శ్రీనివాస్ గాజర్ల సాయికిరణ్ పేర్కొన్నారు. గురువారం జిల్లలగూడలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి గల నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ విదేశాలలో అనేక కమ్యూనిస్టు పార్టీలు కామ్రేడ్ సీతారాం ఏచూరి ని ఆహ్వానించి వారి విలువైన సూచనలు సలహాలు స్వీకరించే వారన్నారు. ఏచూరి సూచనలు దేశం పరిస్థితులను వివరించి ఆ దేశంలో కమ్యూనిస్టు పార్టీ చేయవలసిన కృషి గురించి అడిగే వారన్నారు. ఆ దేశంలో కమ్యూనిస్టు పార్టీ చేయవలసిన కృషి కర్తవ్యం గురించి ఆయన కూలంకషంగా వివరించేవారని గుర్తు చేశారు. జాతి ఐక్యత కోసం కులం మతం తారతమ్యం లేని అసమానతలు లేని సమ సమాజం కోసం సోషలిజం కోసం నిరంతరం పరితపించిన సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు వామపక్ష ప్రజా సంఘాలు వారి లక్ష్యమైన సోషలిజాన్ని సాధించేవరకు పోరాడుతూనే ఉంటారని కామ్రేడ్ సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు తెలుపుతూ ఘన నివాళులు అర్పించారు.

## సీపీఎం దిగ్గజ నేత సీతారాం ఏచూరి కన్నుమూత

మొదటి పేజీ తరువాయి...

మృతితో భారత రాజకీయాల్లో ఓ ధృవతార నింగికేగింది. ఆయన మృతికి ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, సిపిఎం పోలిట్ బ్యూరో సమా పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 - 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజి నీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్ హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్డీ కోర్సులో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమ్జన్గ÷న్సీ విధించడం.. ఏచూరీని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీని కొనసాగించలేక పోయారు. సీతారం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒకసారి చెప్పారు. మొదటి భార్యకి ఒక కుమార్తె, కుమారుడు సంతానం ఉండేది. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు. తప్పు జరిగితే సహించలేని మనస్తత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఎస్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరీ కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి సమాఖ్యకు ఏచూరి మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్షాలకు కంచుకోటగా మార్చారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1990లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2005లో వెస్ట్ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 31 వెయ్యి పలికిన పెద్ద షాపూర్ మాత యూత్ అసోసియేషన్ లడ్డు



శంషాబాద్, సెప్టెంబర్ 12( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలోని మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గండి మైసమ్మ టెంపుల్ దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం లడ్డు వేలంపాటలో 31,000 పలికింది. వినాయక చవితి సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించి ఐదు రోజులపాటు భక్తులచే విశేష పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును గురువారం నిమజ్జనం సందర్భంగా వేలం వేశారు. గ్రామానికి చెందిన గోపన మోని సంతోష్ యాదవ్ వేలంపాటలో లడ్డూ కైవసం చేసుకున్నాడు. పోటాపోటీగా జరిగిన వేలం పాటలు 31,000 కు లడ్డును ఆయన సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద షాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ లడ్డు ఖరీదు చేసిన సంతోష్ యాదవును సన్మానించారు . ఈ కార్యక్రమంలో మాత యూత్ ప్రెసిడెంట్ భాను ప్రకాష్. మాత యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ మండలంలో 33 మంది, గండిపేట్ మండలంలో 13 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు తీసుకున్న రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తున్న ప్రదానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం. సుగుణ



ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి



ఉత్తమ ఉపాధ్యాయులు



ఉత్తమ ఉపాధ్యాయులు




ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న ఏఈఓ శంకర్ రాథోడ్

### ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి

బుద్వేల్, సెప్టెంబర్12(ప్రభాత ఉదయం): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు వారి మానసిక పరిస్థితికి తగ్గట్లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ సూచించారు . ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులకు ఎంపికైన రాజేంద్రనగర్, గండిపేట్ మండలాలకు చెందిన ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు గురువారం సాయంత్రం మైలార్ దేవపల్లిలోని దుర్గా కన్వెన్షన్ లో అవార్డులను అందజేసి సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు తల్లిగా, తండ్రిగా, గురువుగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు . సమాజంలో గురువులకు ఎంతో గౌరవం ఉందని, గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు అందుకు తగ్గట్టుగా పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందన్నారు . తమ వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు కలకాలం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను గుర్తు పెట్టుకోవాలంటే వారిని సన్మార్గంలో నడిపించిన వారిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం సుగుణ, బుద్వేల్, అత్తాపూర్ , శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి, శ్రీలత, కిషన్, ఎన్టీఆర్ నగర్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు, మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**చాలా సంతోషంగా ఉంది : ఝాన్సీ రాణి :**

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని బుద్వేల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రదానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి అన్నారు. రాజేంద్రనగర్ మండలంలో 33 మంది ఉపాధ్యాయులు, గండిపేట్ మండలంలో 13 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు ఇచ్చారని గుర్తు చేశారు . వారిలో బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని గుర్తు చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మూడు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డులు :**

రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వి శ్రీదేవి, సిహెచ్ ఉమ మాలతి , ఎం గాయత్రి లకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం సుగుణ అన్నారు. ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎస్ మంజుల కూడా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డుకు ఎంపికైనారని ఇది తమకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు.



కాటేదాన్‌లోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశమైన కార్మిక సంఘాల నాయకులు

## కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18న కలెక్టరేట్ల ముట్టడి

### 23వ తేదీ కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా

బుద్వేల్, సెప్టెంబర్12(ప్రభాత ఉదయం) : భవన నిర్మాణ కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుంకర రామ్మోహన్ తెలిపారు. గురువారం కాటేదాన్ లోని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు . కార్మికుల సమస్యల సాధన కోసం ఈనెల 23న ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయు నుంచి సుంకర వామ్మోహన్ తో పాటు జి కురుమయ్య, ఏఐటీయూసీ నుంచి ఎస్ మల్లేష్ , ఐ ఎఫ్ టి యు మాస్ లైన్ నుంచి పి. రామదాసు, ఎస్ బీ ఎస్ కే ఎస్ నుంచి కుమార్, రవి, ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుంకర రామ్మోహన్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. 1996 భవన నిర్మాణ కేంద్ర చట్టం, 1979 వలస కార్మిక చట్టాలను, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులను రక్షించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక ప్రతినిధులతో నియమించాలని కోరారు. బోర్డు నిధులు దుబార కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణాలపై రెండు శాతం సెస్సు అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటారు సైకిళ్ళను కార్మికులకు అందించుటకు నిబంధనలను రూపొందించాలని కోరారు. ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, దాహన సంస్కారాలు, ప్రసూతి, వివాహ కానుకలను లక్ష రూపాయలకు పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న ఏ ఎల్ వో, ఏసీఎల్, డీసీఎల్ జూనియర్ , సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సుంకర రామ్మో డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్ షిప్, గృహ వసతి, అడ్డాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. 2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు యుద్ధ ప్రాతిపాదిక న రెన్యువల్ చేయాలన్నారు . ఈశ్రమ్ గుర్తింపు కార్డులను భవన నిర్మాణ కార్మికులందరికీ అందజేయాలన్నారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. ప్రాజెక్టులు, రోడ్లు , పెద్ద పెద్ద కంపెనీలు ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు, వలస కార్మికులందరినీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బోర్డులో నమోదు చేసి సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా చూడాలన్నారు. ఈ డిమాండ్లపై నిరసనలు, ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు.

## దేవునిలో నిద్రించిన పాస్టర్ కె. విజయ రాములు



బుద్వేల్, సెప్టెంబర్12(ప్రభాత ఉదయం): మణికొండ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ కె. విజయ రాములు అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం దేవునిలో నిద్రించారు. నకిరేకల్ సమీపంలోని శాలి గౌరారం ప్రాంతానికి రెవరెండ్ కె విజయ రాములు దేవుని నమ్ముకొని, క్రైస్తవ ఆధ్యాత్మిక చదువు చదువుకుని 30 సంవత్సరాలకు పైగా మణికొండ బాప్టిస్ట్ చర్చిలో సంఘ కాపరిగా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య కె మెరీనా, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రాజేంద్రనగర్, గండిపేట్ మండలాలు ఒకటిగా ఉన్న సమయంలో పాస్టర్స్ ఫెలోషిప్ లో రెవరెండ్ కె. విజయ రాములు చురుకుగా వ్యవహరించేవారు. గండిపేట్ మండలం ఏర్పడ్డాక అక్కడి పాస్టర్స్ ఫెలోషిప్ లో ఆయన గతంలో ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులుగా కొనసాగుతున్నారు. అస్వస్థకు గురై తొమ్మిది రోజుల క్రితం అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయన గురువారం దేవుని లో నిద్రించారు. ఆయన సమాధి కార్యక్రమాలు పలువురు పాస్టర్లు, వందలాదిమంది సంఘ విశ్వాసులు , కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు హాజరు కాగా మణికొండ లో జరిగాయి.

**సంతాపం తెలిపిన రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు :**

రెవరెండ్ కె. విజయ రాములు దేవుని లో నిద్రించడం పట్ల రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. రెవరెండ్ విజయ రాములు కుటుంబ సభ్యులకు దేవుడు ఆదరణ, ఓదార్పు కలుగ చేయాలని ప్రార్థించారు.



పత్తి కుంటలో గణేష్ నిమజ్జనం ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

## పత్తికుంటలో ఆరవ రోజు గంగమ్మ ఒడిలో విఘ్నేశ్వరుడు

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిహెచ్ఎంసి అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం ) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట గణేష్ నిమజ్జనం కేంద్రంలో గురువారం ( 6 వ రోజు ) గణనాథులు గంగమ్మ ఒడిలో చేరారు. రాజేంద్రనగర్ పత్తి కుంట లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించి నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించారు. అందులో భాగంగా రాజేంద్రనగర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ జాయింట్ కన్వీనర్ ఇ.వేణుగోపాల్ వారి ఇంట్లో ప్రతిష్టించిన వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ కన్వీనర్ వై .శ్రీధర్, డి యాదగిరి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అరికెపూడి నీకు దమ్ముంటే కాంగ్రెస్‌లో చేరినట్లు నిజాయితీగా ప్రకటించి రాజీనామా చేయాలి: బూర్కుంట సతీష్ డిమాండ్

శంషాబాద్, సెప్టెంబర్ 12( ప్రభాత ఉదయం) టిఆర్ఎస్ పార్టీ టికెట్ పై గెలిచి కాంగ్రెస్ లో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కీ ధైర్యం నిజాయితీ ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అంగీకరించి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్ డిమాండ్ చేశారు. గురువారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేర్లింగంపల్లి నుండి టిఆర్ఎస్ పార్టీపై గెలిచి ఇటీవలే కాంగ్రెస్ లో చేరినట్లు ప్రకటించిన అరికపూడి గాంధీ మళ్లీ మాట మార్చి తాను పార్టీ లో కొనసాగుతున్నానని పేర్కొంటూనే పాడి కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఆయనకు ఏ మాత్రం నీతి నిజాయితీ ఉన్న. రాజ్యాంగంపై నమ్మకం ఉంటే కే శరతుగ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ పై గెలుస్తానని ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి పై దాడి చేస్తే తాము చూస్తూ ఊరుకోమని తెలంగాణలో తిరగకుండా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కూచిరెడ్డి శంకర్ రెడ్డి. నందిగామ రాజశేఖర్ గౌడ్. చిన్న గండు రాజేందర్. వీరమల్ల హనుమంతు. చలివేంద్రి వెంకట్ రెడ్డి.రమేష్. జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపిదే అధికారం





కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మీడియా సమావేశంలో పాల్గొన్న రాజీవ్ చంద్రశేఖర్ రామచంద్ర రావు. శ్రీనివాస్ రెడ్డి. బుక్క వేణుగోపాల్

శంషాబాద్, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించి అధికారంలోకి రాబోతున్నదని కేంద్ర మాజీ మంత్రి బిజెపి జాతీయ నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి సభ్యత్వాన్ని బిజెపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అనగోనే భాస్కర్ గౌడ్ భార్య గీతకు అందజేసిన అనంతరం సంఘీగూడలోని బిజెపి నాయకుడు కొత్త శ్రీకాంత్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భావించిందని అన్నారు. రాబోయే ఎన్నికల నాటికి తెలంగాణలో అతిపెద్ద పార్టీగా అవతరించి అధికారాన్ని చేపడుతుందని ఆయన ఆసక్తి చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు మరింత దృఢ సంకల్పంతో పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రతి కుటుంబానికి చేరే విధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. దేశానికి సురక్షితమైన పాలన అందించడం బిజెపికే సాధ్యమైతుందని ప్రతి ఒక్కరు దీనిని గమనించి బిజెపి సభ్యత్వం తీసుకొని పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు. జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గం పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాసరెడ్డి.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్. మండల మాజీ వైస్ ఎంపీపీ పంతంగి రాజుభూపాల్ గౌడ్. మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ కొమురయ్య. కొత్త నారాయణరెడ్డి . . మల్లేష్ యాదవ్.అనగోనే భాస్కర్ గౌడ్. వెంకటేష్ గౌడ్. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అనంతపురంలో విఘ్నేశ్వరుడి పూజల్లో భక్త మండలి

## అనంతపురం శివాలయంలో ఘనంగా వినాయకుడి పూజలు

### భక్తమండలి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు

గద్వాల, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) గద్వాల మండలం అనంతపురం గ్రామం తీగలపల్లి శివాలయంలో విఘ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. భజన మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# రాష్ట్రంలో రౌడీ పాలన సాగుతుంది

**రాజేంద్రనగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి**

**కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి..**

**తొమ్మిది నెలలల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అన్ని రంగాల్లో నాశనం చేసింది..**

**రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రశ్నించిన వారందరిపై దాడులు చేస్తుంది..**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రౌడి పాలన సాగుతుందని,ఎమ్మెల్యేకే రాష్ట్ర రాజధానిలో రక్షణ లేకపోతే సామాన్య ప్రజల సంగతేమిటని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ప్రశ్నించారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ...గత కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనలు చూడలేదన్నారు.కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అరికపూడి గాంధీ అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.తొమ్మిది నెలలల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అన్ని రంగాల్లో నాశనం చేసిందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రశ్నించిన వారందరిపై దాడులు,కేసులతో భయపెట్టాలని చూస్తుందని,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా ఇలాంటి వాటికి అదిరేది బెదిరేది లేదన్నారు.కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గూండాలతో దాడి చేయిస్తారా అని ప్రశ్నించారు.ఇది పూర్తిగా పోలీసుల వైఫల్యమేనని చెప్పారు.రాష్ట్ర డీజీపీ వెంటనే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఎమ్మెల్యే గాంధీ వాడిని పరుష పదజాలంపై చర్యలు తీసుకొని పోరెడ్డి ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఇతరులకు నీతులు చెప్పుడు కాదని,తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాస్వామిక పాలనపై స్పందించాలని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో దాడులకు స్థానం లేదని స్పష్టం చేశారు.పాడి కౌశిక్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఉంటారని స్పష్టం చేశారు.



రాజేంద్రనగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి



## మానవత్వం చాటుకున్న యువ నాయకుడు గరుగురాజు ముదిరాజ్

**సొంత నిధులతో చిలుకూరు ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ**

మొయినాబాద్ , సెప్టెంబర్ 12 ( ప్రభాత ఉదయం) మండల పరిధిలోని చిలుకూరు ప్రైమరీ స్కూల్లో దుస్తుల పంపిణీ విద్యార్థుల బంగారు భవిష్యత్తే తమ ప్రధాన లక్ష్యమని గరుగు రాజు ముదిరాజ్ అన్నారు. గురువారం చిలుకూరు గ్రామంలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు గరుపు రాజు ఆయన సొంత నిధులతో ఉచితంగా ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు దుస్తుల పంపిణీ నిర్వహించారు అనంతరం ఆయన పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు దుస్తుల కొరత ఉందని చెప్పడంతో సానుకూలంగా స్పందించి నేను విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు దుస్తులతో పాటు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ సందర్భంగా, యువ నాయకుడు గరుకు రాజు ముదిరాజ్, మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నేను కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను సరైన మార్గంలో నిలబెట్టే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థులకు తమ వంతుగా అండగా నిలుస్తానని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు ముందు కూడా కూడా చేశానని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు జెకరయ్య , రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, గరుగు రాజశేఖర్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు



జలమండలి ఎండి అశోక్ రెడ్డికి డ్రైనేజీ సమస్యను వివరిస్తున్న రామంతపూర్ కాలనీ వార్తలు

## డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం: జలమండలి ఎండి అశోక రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 12(ప్రభాత ఉదయం) నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్య లేకుండా పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని జలమండలి ఎండి అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం రామంతపూర్ భగత్ కాలనీ వాసులతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి తో కలిసి జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను వివరించారు. రామంతపూర్ భగత్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు. రామంతపూర్ లోని రామ్ రెడ్డి నగర్ నుంచి ఉప్పల్ నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్ లైన్ ను సూపర్ తో శుభ్రం చేయాలని కోరారు. త్వరలోనే పనులు చేపట్టనున్నట్టు అశోక్ రెడ్డి చెప్పారు. కాప్రా సర్కిల్లో జోహార్ నగర్ కాలనీలో నుంచి వచ్చే డ్రైనేజీ సమస్య పరిష్కరించాలన్నారు ఈ మూడు సమస్యలను అతి త్వరలో పరిష్కారం చేసేందుకు కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు అశోకు రెడ్డి సూచించారు .ఈ కార్యక్రమాల్లో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వదిలేసి యాదవ్ , కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , తదితరులు పాల్గొన్నారు

## కొత్తకోట మండల కేంద్రంలో ఘనంగా వినాయక చవితి పూజలు



విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

కొత్తకోట ,సెప్టెంబర్12 (ప్రభాత ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలోని గణేష్ నగర్ లోని రచ్చబండ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ,వేముల సుజాత కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సంవత్సరం ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని, వ్యాపారాలు బాగా జరగాలని, ప్రతి సంవత్సరం జరుపుకునే వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ విశ్వేశ్వరుడు ఎల్లవేళలా కరుణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు చిన్నారులు ఉత్సాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకో

**కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి**



కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండి చీరలు, గాజుల సాంస్కృతి మొదలవ్వాలి నాడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు గాజులు సంస్కృతి మొదలవ్వాలిని వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు, చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటలు పై శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యేలపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో భార్యను, కూతుర్ని అడ్డుపెట్టుకొని "కౌశిక్ రెడ్డి శవయాత్ర"రాజకీయం చేసి గెలిచిన నువ్వు ఇతర ఎమ్మెల్యేలను గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా బర్లలాగా ఉన్నందుకు ముందు కేటీఆర్, హరీష్ రావుకు గాజులు, చీరలు అందించాలని అన్నారు. ఇతర పార్టీల నాయకులు చేరికతోనే టిఆర్ఎస్ పార్టీ పుట్టిందని, కెసిఆర్ రాజకీయ పుట్టుక ఎక్కడుందో చూసుకోవాలని అన్నారు కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. 10 ఏళ్లపాటు కిరాయింపులను ప్రోత్సహించిన కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులకు ఏం పంపుతావని ప్రశ్నిస్తున్నాను. కౌశిక్ రెడ్డి పై తక్షణమే కేసు నమోదు చేసి ఆయనపై చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ ను కోరారు.



## గణనాథుడి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి.ఎస్ రంగరాజన్ స్వామి**

మొయినాబాద్ సెప్టెంబర్ 12 ( ప్రభాత ఉదయం) మండల పరిధిలోని చిలుకూరులో వినాయక అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని ఆయన అన్నారు మండల పరిధిలోని చిలుకూరులో గణేష్ నవరాత్రులు ఉత్సవాల భాగంగా ప్రతిష్ఠించిన గణనాథులకు మండపాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు రంగరాజన్ స్వామికి ,మాజీ ఉపసర్పంచ్ నరసింహ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షుడు సుభాష్ గౌడ్ , శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా చిలుకూరు గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలిపారు అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భక్తుడు పవన్ కుమార్, ఇసంపల్లి కృష్ణ, రమేష్ గౌడ్, దర్గా నరేందర్ ,సురేందర్ గౌడ్,కుమార్ గౌడ్, వీరేష్ గౌడ్, పాత్రికేయులు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, జమల్ పూరి రాజేందర్ , దర్గా నరసింహ,విక్రమ్ రెడ్డి, మల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అభిలాష్ గౌడ్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## పురానాపూల్ గల్బ వీధిలో ఘనంగా గణనాథుడు ఉత్సవాలు

బహదూర్ పుర, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) పాతబస్తీ పురాణాపూల్ గల్బవీధిలో స్థానిక యూత్ అసోసియేషన్ ఆద్వ ర్యంలో ప్రతిష్ఠించిన భారీ గణనాథుడు పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.28 అడుగుల ఎత్తు గణనాథుడి ప్రతిమకు భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.



మహిళ నాయకురాలు సభ్యత్వ నమోదు పై ఫోన్‌లో చూపిస్తున్న కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

## తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

**కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్**

శంషాబాద్, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం) తెలంగాణలో బిజెపి గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మెరుపులు వచ్చారు. గురువారం బిజెపి రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం లో భాగంగా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ, గ్రామం శంషాబాద్ ,మండల్ రాజేందర్ నగర్ ,అసెంబ్లీ లో జరిగింది. ఈ సభ్యత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ , ఎన్ రామచంద్ర రావు , తెలంగాణ సభ్యత్వ ప్రముఖ డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్, తోకల శ్రీనివాస్ రెడ్డి , బొక్క బాల్ రెడ్డి, రాజగోపాల్ గౌడ్ , బుక్కా వేణుగోపాల్, ఎం కొమురయ్య ,మదన్ మోహన్ గుప్తా, మహేందర్, యువమోర్చా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, లక్ష్మీనారాయణ, బిక్షపతి యాదవ్, నాగేష్ ,విజయ్ ,ఎస్ మల్లారెడ్డి ,చిటికెల వెంకటయ్య , జైపాల్ రెడ్డి, శివరాజ్ , అధిక సంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

గద్వాల,సెప్టెంబర్12(ప్రభాత ఉదయం) ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, కేటిదొడ్డి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేటిదొడ్డి గ్రామానికి చెందిన చాకలి సరోజ ఆంజనేయుల దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. వారి కుమారుడు చాకలి వినోద్ (23) వృతిరిత్యా వ్యవసాయం చేస్తుండేవాడు. చాకలి వినోద్ కు మాచర్ల గ్రామానికి చెందిన ఓ యువతితో ఆరునెలల క్రితం వివాహం జరిగింది. శుక్రవారం



సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెందాడు. గత కొంతకాలంగా మృతుడు మానసిక ఆరోగ్య పరిస్థితులు బాగలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## తెలంగాణలో రౌడీల పాలన: సి అరుణ్ ముదిరాజ్

**పోరాడి సాధించుకున్న తెలంగాణలో అస్తవ్యస్త పాలన**

**కౌశిక్ రెడ్డి పై దాడిని ఖండించిన అరుణ్ ముదిరాజ్**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12(ప్రభాత ఉదయం)పోరాడి సాధించుకున్న సొంత రాష్ట్రం తెలంగాణ లొ., మళ్ళీ ఆంధ్ర నాయకుల పెత్తనం మొదలయ్యిందని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సి అరుణ్ మదిరాజ్ ఆరోపించారు. గురువారం ఎమ్మెల్యే పైడి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ...గుంపు మేస్త్రి ఆధ్వర్యంలో తెలంగాణ మళ్ళీ మొదలైన ఆంధ్ర నాయకుల జులుం ఏంటని ప్రశ్నించారు.రౌడీలతో హైదరాబాద్ లొ జులూస్ చేస్తున్న ఆంధ్ర ఎమ్మెల్యే గాంధీ స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నడిబొడ్డున ఆంధ్ర ఎమ్మెల్యే గాంధీ అరాచకం దుర్మార్గమైన చర్య అన్నారు.. గత తొమ్మిది ఏళ్లుగా నోరు మెదపని ఆంధ్ర పెత్తందార్లు ప్రస్తుతం గుంపు మేస్త్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టుపెట్టారు.... దొంగ చేతికి తాళం, గుంపు మేస్త్రి చేతిలో తెలంగాణ ప్రజలు అన్యాయానికి గురవుతున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నాయకులు సి అరుణ్ ముదిరాజ్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.